TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 21 | మంగళవారం, 04 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 21 | 04-08-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

# కొత్త పెన్షన్లు అందేది వీరికే

**కొత్త పెన్షన్ల పంపిణీ మార్గదర్శకాలు ఖరారయ్యాయి. ఆగస్టు 15 నుంచి చేయూత పథకం కింద కొత్త పింఛన్లు అందించనుంది.**

**హైదరాబాద్, ఆగస్టు 3:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పెన్షన్ల పంపిణీ మార్గదర్శకాలు ఖరారయ్యాయి. సీఎం రేవంత్ ఇప్పటికే కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి చేయూత పథకం కింద కొత్త పింఛన్లు అందించనుంది. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులలో అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని డిసైడ్ అయ్యారు. దాదాపు పది లక్షల మందికి కొత్త పెన్షన్ల కోసం రూ 2,500 కోట్ల మేర ప్రభుత్వం పైన భారం పడుతుందని లెక్కలు తేల్చారు.తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. కుల గణన లెక్కల మేర తేల్చిన అర్హులకు అనుగుణంగా కొత్త లబ్దిదారులను ఖరారు చేస్తున్నారు.



కొత్తగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా బాధితులకు కూడా పింఛన్లు అందిచాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా అర్హులను వెంటనే గుర్తించాలని సూచించారు. ఈ మేరకు తొలి దశలో సుమారు 2.5 లక్షల కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల చేయూత పెన్షన్లు అందుతుండ గా.. కొందరు అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు క్షేత్ర స్థాయి సమాచారం సేకరణలో తేలినట్లు చెబుతు న్నారు. వీరి పైన వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభానికి ముందే అనర్హులను గుర్తించి ఏరి వేయాలని భావిస్తున్నారు. కాగా.. 2026-27 వార్షిక బడ్జెట్ లోనూ కొత్త పెన్షన్ల పంపిణీ పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.కాగా, తాజాగా సీఎం రేవంత్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

**నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్**

# శస్త్రచికిత్సలు పూర్తి

## : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డివ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు.నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు.

**అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి మోసం చేశారు..**

# సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 3 :** అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఈరోజు (సోమవారం) మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. గడ్డం వేణు రాసింది సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని చెప్పుకొచ్చారు.యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు..వేణు రాసిన సూసైడ్ నోట్ సీఎం రేవంత్‌రెడ్డికి అందిందా...? రాష్ట్రంలో, దేశంలో యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు ఈ విషయంపై స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ కనపడరని చెప్పు కొచ్చారు. సొంత నియోజకవర్గంలో యువకుడు

# కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం

## : కిషన్‌రెడ్డి

**ఢిల్లీ, ఆగస్టు 3 :** అప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికా రు లకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ౹ాఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు.౹ాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా



ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుంది..తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు౹ాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్స్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.2వేల మందికి ఉద్యోగాలు...దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే +-8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని అ భిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

# గుర్తింపు కార్డులు జారీ చేస్తాం!

## : మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 3:** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు.జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత చేశారు.

**రంజాన్‌కు రూ.33 కోట్లు.. బోనాలకు రూ.20 కోట్లేనా..**

# రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు 3:** బోనాల పండుగ నిధుల కేటాయింపుపై తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వివాదం చెలరేగింది. రంజాన్‌కు రూ.33 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్.. బోనాలకు రూ.20 కోట్లు మాత్రమే ఇవ్వడం వివక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. హిందూ పండుగలకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని కూడా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు .తెలం గాణలో పండుగలకు నిధులు కేటాయించడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఉద్దేశించి.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రంజాన్ పండుగ నిర్వహణకు రూ.33 కోట్లు కేటాయించిన రేవంత్ రెడ్డి సర్కార్.. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బోనాల ఉత్సవాలకు కేవలం రూ.20 కోట్లు మాత్రమే ఇవ్వడం సరైందేనా అని ప్రశ్నించారు.ఆదివారం ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. తెలంగాణలో హిందూ పండుగలు, ఉత్సవాల నిర్వహణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు.

**ప్రజలను చంపాలనుకోవటం లేదు..**

# ఇరాన్‌తో చర్చలపై ట్రంప్..



**అమెరికా:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో చర్చలపై క్లారిటీ ఇచ్చారు. ఈ రోజు (సోమవారం) నుంచే ఇరాన్‌తో అమెరికా చర్చలు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని అన్నారు. తాను ప్రజలను చంపాలనుకోవటం లేదని తేల్చి చెప్పారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..'ఇరాన్‌తో సోమవారం మధ్యాహ్నం నుంచి చర్చలు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఈ చర్చలు ఎలా సాగుతాయో వేచి చూడాలి. నేను ప్రజలను చంపాలనుకోవట్లేదు. ఎందుకంటే సైనిక దాడుల వల్ల చాలా మంది చనిపోతారు. అది నాకు ఇష్టం లేదు' అని స్పష్టం చేశారు.ఇరాన్‌పై దాడి తాత్కాలికంగా నిలిపివేతగత వారం ఇరాన్‌పై జరపాలనుకున్న అత్యంత భారీ సంయుక్త సైనిక దాడులను అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు తాత్కాలికంగా నిలిపివేశాయి. యుద్ధాన్ని ముగించేందుకు ఇరుపక్షాల మధ్య ఒక ప్రాథమిక శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు.

# మరో జిల్లా పర్యటనకు వైఎస్ జగన్..

**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వైఎస్ జగన్ సందర్శిస్తారు. పొగాకు కొనుగోళ్లను పరిశీలించనున్న వైఎస్ జగన్ .. పొగాకు రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించింది. జూలై 22వ తేదీ వివిధ జిల్లాల పొగాకు రైతులు జగన్‌ను కలిసి తమ బాధలు చెప్పుకున్న సంగతి తెలిసిందే.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ బుధవారం రోజు తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించనున్న జగన్, కొనుగోళ్ల తీరును పరిశీలించడంతోపాటు పొగాకు రైతులతో నేరుగా మాట్లాడనున్నారు. బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాల సమయంలో వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. ఉదయం 10.30 గంటలకు



దేవరపల్లి చేరుకుంటారు. అక్కడ పొగాకు కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోళ్లను వైసీపీ అధినేత పరిశీలిస్తారు. అనంతరం పొగాకు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్న జగన్.. పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకుంటారు. రైతుల సమస్యలు, ఇబ్బందులపై వారితో చర్చిస్తారు. అనంతరం మధ్యాహ్నం దేవరపల్లి నుంచి తిరుగు ప్రయాణమవుతారని వైసీపీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది .మరోవైపు వివిధ జిల్లాలకు చెందిన పొగాకు రైతులు ఇటీవల వైఎస్ జగన్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. పొగాకు ధరల సంక్షోభం, కొనుగోళ్లలో తీవ్ర జాప్యంపై తమ సమస్యలను జగన్ వద్ద ప్రస్తావించారు. వేలం ప్రారంభమై ఇన్ని రోజులు గడిచినా పొగాకు కొనుగోళ్లు పూర్తికాలేదని.. జులై నాటికి ముగియాల్సిన అమ్మకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని జగన్ వద్ద ప్రస్తావించారు. కొన్ని వేలం కేంద్రాల్లో 30 నుంచి 40 శాతం వరకు నో బిడ్స్, రిజెక్షన్లు నమోదవుతున్నాయని.. తిరస్కరించిన ఒక్కో బేలును మళ్లీ వేలానికి తీసుకురావడానికి కనీసం రూ.1,000 అదనపు భారం పడుతోందని వాపోయారు. ఒక్కో బ్యారన్‌పై రూ.5 లక్షల వరకు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మాతృభూమి రుణం తీర్చుకోండి

- పెట్టుబడులతో ముందుకు రండి
- భట్టి విక్రమార్క పిలుపు
- బాల్టిమోర్‌లో 19వ ఏటిఏ జాతీయ మహాసభ
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ప్రసంగం






**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** తెలంగాణను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ జాతీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, విదేశాల్లో స్థిరపడి విజయాలు సాధించిన ప్రవాస తెలంగాణవాసులు తమ మాతృభూమి అభివృద్ధికి పెట్టుబడులు పెట్టాలని, తమ అనుభవాన్ని రాష్ట్ర పురోగతికి వినియోగించాలని కోరారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలం గాణలో పెట్టుబడులు పెట్టే వారికి సింగిల్-విండో వ్యవస్థ ద్వారా అన్ని అనుమతులు వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలు, సామాజిక కార్యక్రమాలు, విద్యా రం గంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం పూర్తి సహకారం అం దిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా తనను పంపించి ప్రవాసులను తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానిం చారని వెల్లడించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులకు అవసరమైన ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని 56 కిలోమీటర్ల మూసీ నదిని లండన్ థేమ్స్ నది తరహాలో అభివృద్ధి చేస్తున్నామని, నగర రూపురేఖలను మార్చేలా పునరుజ్జీవనం చేపట్టామని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు గొప్ప ఆస్తులుగా నిలిచాయని గుర్తు చేసిన భట్టి, ప్రస్తుతం రీజినల్ రింగ్ రోడ్, 36 రేడియల్ రోడ్లు, హైదరాబాద్--సికింద్రాబాద్--సైబరాబాద్‌కు ఆనుకుని ప్రపంచ స్థాయి "ఫ్యూచర్ సిటీ" నిర్మాణం జరుగుతోందని తెలిపారు.

మానవ వనరుల అభివృద్ధే రాష్ట్ర పురోగతికి పునాది అని పేర్కొంటూ, సాధారణ కుటుంబాల పిల్లలు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్"ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కోటి 25 ఎకరాల్లో, రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నామని వెల్లడించారు. ఈ విద్యా విప్లవంలో కూడా ప్రవాసులు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

ప్రవాస తెలంగాణవాసులు మరియు వారి తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భట్టి విక్రమార్క ప్రకటించారు. విదేశాల్లో ఉన్నా, స్వగ్రామాల్లో ఉన్నా వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేలా ఈ వ్యవస్థ పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.

చివరిగా, తెలంగాణలో ప్రస్తుతం ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని గుర్తు చేస్తూ, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలంగాణ పౌరులు ఆన్‌లైన్ ద్వారా ఓటరు హక్కు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ప్రవాసి ఈ అవకాశాన్ని వినియోగించుకుని తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని

## మేడ్చల్ పెద్ద చెరువులో అనుమానాస్పద మృతి



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు మధ్యలో ఉన్న చెట్టుకు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వేలాడుతూ కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు మృతదేహాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి గుర్తింపు, మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. ఇది ఆత్మహత్యా, ప్రమాదవశాత్తూ జరిగిందా, లేక ఇతర కారణాలున్నాయా అనే అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిపాలు శిశువుకు తొలి టీకా, తొలి ఆహారం, జీవితాంతం ఆరోగ్యానికి బలమైన పునాది

- డాక్టర్ స్రవంతి వైద్య అధికారి



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 03:** సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో డాక్టర్ స్రవంతి గారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం లో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ప్రతి సంవత్సరము ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తాము అని, ఈ వారవోత్సవం ముఖ్య ఉద్దేశము తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందని మరియు ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, మొదటి 6 నెలలు వరకు శిశువుకు తల్లిపాలు తప్పకుండా పట్టించాలి అని చెప్పారు. పాప పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు శిశువుకు తొలి. టికా వంటివని, ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తెలియజేశారు. తల్లిపాలు తాగే పిల్లలకు విరేచనాలు, నిమోనియా వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తక్కువ అని, శిశువు మెదడు ఎదుగుదలకు,శారీరక మరియు మానసిక అభివృద్ధికి తల్లిపాలు ఎంతో అవసరమని, తల్లి బిడ్డల మధ్య ప్రేమ అనుబంధం మరింత బలపడుతుందని, తల్లిపాలు ఎల్లప్పుడూ పరిశుభ్రమైనవి అని, ఈ పాలు సరైన ఉష్ణోగ్రతలో ఉంటాయని, వీటికి ఎలాంటి ఖర్చు ఉండదని డాక్టర్ స్రవంతి గారు తెలియజేశారు. తల్లి పాపకు పాలు ఇవ్వడం వలన ప్రసవం తర్వాత గర్భాశయం సాధారణ స్థితికి రావడానికి సహాయ పడుతుందని, ప్రసవానంతరశీ రక్తస్రావం తగ్గుతుందని,రొమ్ము క్యాన్సర్లు, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని మరి యు తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలియజేశారు. మరియు శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించాలని, మొదటి ఆరు నెల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని, నీరు లేదా ఇతరహారము అవసరము లేదని డాక్టర్ స్రవంతి చెప్పారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భవతుంలందరూ అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే బాలామృతము, గుడ్లు మరియు మురుకులు తప్పకుండా తీసుకొని, తినాలని తెలియజేశారు. వీటివలన తల్లికి , బిడ్డకు కావలసిన పోషకాహారం అందుతుందని చెప్పారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ మాట్లాడుతూ తల్లులందరూ పాప పుట్టిన వెంటనే మరుపాలు తప్పకుండా తాపించాలని, కాన్పు అయిన తర్వాత పిల్లలందరికీ వ్యాధినిరోధక టీకాలు తప్పకుండా ఇప్పించాలని తెలియజేశారు. తరువాత హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులు అందరూ కూడా పోషకాహారము భుజించాలి అని, గర్భవతులు మామూలుగా స్త్రీలు తీసుకునే ఆహారము కంటే ఎక్కువ హారము, ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తీసుకోవాలని, ఎందుకు అనగా తల్లికి మరియు గర్భంలో ఉన్న శిశువుకు శక్తి కావాలంటే ఎక్కువ హారం తీసుకోవాలని చెప్పారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్డు వంటి పోషక ఆహారాలు తీసుకోవాలని, పోషకాహారము తీసుకోవడం వలన కాన్పు సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగమని తల్లీ, బిడ్డ క్షేమంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రమ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ పుష్ప , ఏఎన్ఎం లు మధువాణి , లలిత , ఆశలు, గర్భవతులు మరియు బాలింత తల్లులు పాల్గొన్నారు.

## గీతా పారాయణ మహాయజ్ఞానికి మీడియా సహకారం మరువలేనిది



- జర్నలిస్టులకు ఘన సన్మానం చేసిన సదానంద్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్:** శ్రీమద్భగవద్గీత సందేశాన్ని ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరవేయాలనే మహోన్నత సంకల్పంతో నిర్వహించిన గీతా పారాయణ కార్యక్రమం విజయవంతం కావడంలో మీడియా అందించిన సహకారం ఎనలేనిదని బీజేపీ మాజీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి, గీత వాహిని వ్యవస్థాపకురాలు శ్రీదేవి రెడ్డి పేర్కొన్నారు. గీతా పారాయణ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం వార్తలను ప్రచారం చేస్తూ తమకు అండగా నిలిచిన వికారాబాద్ జిల్లా జర్నలిస్టులను వారు సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు శాలువాలు కప్పి, భగవద్గీత పుస్తకాలను అందజేసి వారి సేవలను కొనియాడారు. అనంతరం సదానంద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, సమాజంలో మంచి ఆలోచనలు, ఆధ్యాత్మిక విలువలు, సామాజిక చైతన్యాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. గీతా పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మీడియా అందించిన ప్రోత్సాహం వల్ల వేలాది మందికి భగవద్గీత సందేశం చేరిందని, ఇందుకు ప్రతి జర్నలిస్టుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గీత వాహిని వ్యవస్థాపకురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ, భగవద్గీత బోధనలు సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు యువతకు సరైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని చెప్పారు. గీతా పారాయణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా అందించిన సహకారం చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సమాజ హితానికి, ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడే కార్యక్ర మాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కాగా, సమాజ శ్రేయస్సు, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణ కోసం సదానంద్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రశాంత్ సదానంద్ తోపాటు పలువురు కొనియాడారు. తమ సేవలను గుర్తించి గౌరవిస్తూ సన్మానించడం అభినందనీయమని జర్నలిస్టులు క్యూ న్యూస్ ఛానల్ ప్రతినిధి జాక వెంకటేష్, క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఆంగ్ల దినపత్రిక ప్రతినిధి దోమ సంతోష్, వెలుగు దినపత్రిక ప్రతినిధి కోటపల్లి శ్రీధర్, ఈ-టీవీ రిపోర్టర్ ప్రవీణ్ చారి, నమస్తే తెలంగాణ రిపోర్టర్ గొడుగు అశోక్ ముదిరాజ్, సాక్షి దినపత్రిక రిపోర్టర్ నరేష్, ప్రజా దర్బార్ దినపత్రిక ప్రతినిధి వెంకటేష్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూమి ఫెన్సింగ్ తొలగించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- ఆకులు సతీష్ డిమాండ్




**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** పేట్ బషీర్‌బాద్ సర్వే నెంబర్ 23లో ఉన్న సుమారు రెండు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారులు గత జూన్ నెలలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని సామాజిక కార్యకర్త ఆకులు సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమికి మళ్లీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణలకు అవకాశం లేకుండా రక్షించాలని కోరారు. గతంలో ఈ భూమిని డీసీపీ కార్యాలయం నిర్మాణానికి కేటాయించిన నేపథ్యంలో, అదే ప్రయోజనం కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, అది సాధ్యం కాకపోతే ప్రజా అవసరాలకు కేటాయించి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ భూమిని ప్రైవేట్ బిల్డర్ వినియోగించకుండా ఉండేందుకు కుత్బుల్లాపూర్ అధికారులు అక్కడ కందకాలు తవ్వినట్లు తెలిపారు. అయితే ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డును తొలగించి ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై ఇప్పటివరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని సమాచారం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు భూమికి మళ్లీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వత రక్షణ కల్పించాలని ఆకులు సతీష్ కోరారు.

## కూతురితో మొదటి పీరియడ్స్ గురించి ఎలా మాట్లాడాలి? తల్లిదండ్రులకు 7 చిట్కాలు!




భారతీయ సమాజంలో పీరియడ్స్ పట్ల మూఢనమ్మకాలు ఉంటాయి. అంతేకాకుండా పీరియడ్స్ అనేది కేవలం తల్లి-కూతుళ్ల విషయంగానే చూస్తుంటారు. కానీ ఈ ఆలోచన మారాల్సిన అవసరం ఉంది. అపోహలను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత. పీరియడ్స్ అనేది ఒక సాధారణ శారీరక ప్రక్రియ అని, ఇందులో భయపడటానికి లేదా దాచడానికి ఏమీ లేదని తండ్రి కూడా మాట్లాడటం వల్ల అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. స్కూల్ లేదా బయటి పని మీద వెళ్లినప్పుడు తండ్రి వద్ద శానిటరీ ప్యాడ్లు అడగడానికి సంకోచించని వాతావరణం ఇంట్లో ఉండాలి. కూతురితో మొదటి పీరియడ్స్ గురించి ఎలా మాట్లాడాలో తెలుసుకుందాం. భారతీయ కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలతో పీరియడ్స్ (రుతుక్రమం) గురించి మాట్లాడటానికి తరచుగా సంకోచిస్తుంటారు. కానీ, పీరియడ్స్ అనేది ఒక సహజమైన శారీరక ప్రక్రియ. మనం మాట్లాడినా మాట్లాడకపోయినా, ఈ మార్పుల గురించి అమ్మాయిలు తెలుసుకోవడం ఆపలేం. ముఖ్యంగా అమ్మాయికి మొదటిసారి పీరియడ్స్ వచ్చే ముందే, ఈ ప్రక్రియపై ఆమెకు పూర్తి అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత. కేవలం శారీరక మార్పుల గురించే కాకుండా, సమాజంలో ఉన్న సవాళ్లు, మూఢనమ్మకాల పట్ల కూడా ఆమెను చైతన్యపరచాలి.
టీనేజ్ కూతురితో పీరియడ్స్ గురించి మాట్లాడటం సమాచారం అందడం చాలా ముఖ్యం.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ పరిధిలో ఉన్న దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డి. పోచంపల్లి గ్రామానికి చెందిన బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. సమాజంలో విద్యకు ప్రాధాన్యం పెంచేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో చదువును కొనసాగించాలని, ఉజ్వల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కోల సాయి యాదవ్, బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు బిక్షపతి గౌడ్, ఈ. శ్రీనివాస్, దార మహేష్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంల వద్ద అమాయకులను లక్ష్యంగా చేసుకున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- 130 ఏటీఎం కార్డులు, స్వైప్ మెషీన్లు, ఆటోలు, నగదు స్వాధీనం

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమీన్‌పూర్ పోలీసులు ఏటీఎంల వద్ద అమాయకులను, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేశారు. నిందితులు ఏకాంతంగా ఉన్న ఏటీఎంలను ఎంచుకుని, సహాయం చేస్తున్నట్లు నటించి బాధితుల ఏటీఎం పిన్‌ను గమనించి, అసలు కార్డును నకిలీ కార్డుతో మార్చేవారు. అనంతరం ఆ కార్డులను ఉపయోగించి నగదు డ్రా చేయడం లేదా పీఓఎస్ (స్వైప్) మెషీన్ల ద్వారా కొనుగోళ్లు చేసి మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. జూలై 27, 2026న కిస్తారెడ్డిపేటలోని ఎస్‌బీఐ ఏటీఎంలో ఓ బాధితుడిని ఇదే తరహాలో మోసం చేసి, అతని ఖాతా నుంచి రూ.65,400 అక్రమంగా డ్రా చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముఠాను పట్టుకున్నారు. పోలీసులు మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అరెస్టైన వారిలో షహ్జాద్ అలియాస్ సజ్జా (19), అజ్రుద్దీన్ (25), మొహమ్మద్ జాఫర్ (20) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నివసిస్తున్న రాజస్థాన్ వాసులు కాగా, మొహమ్మద్ వసీం (25), సాకిబ్ (28), మహ్మద్ అస్ఫాక్ ఖాన్ (25) హర్యానాలోని పల్వాల్ జిల్లాకు చెందినవారు. పరారీలో ఉన్న సోహిల్, ముబారక్ కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుల వద్ద నుంచి 130 ఏటీఎం కార్డులు, రెండు భీమ్ యూపీఐ పైన్ ల్యాబ్స్ పీఓఎస్ (స్వైప్) మెషీన్లు, నేరాలకు ఉపయోగించిన మూడు ఆటోరిక్షాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.27,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు పోలీసుల సూచనలు
ఏటీఎంల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. ఏటీఎం కార్డు, పిన్‌ను ఎవరికీ ఇవ్వవద్దు. పిన్ నమోదు చేసే సమయంలో కీప్యాడ్‌ను చేతితో కప్పాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



TGTEL/26/A4985

# జీడిపప్పును తింటే శరీరంలో కొవ్వు పెరుగుతుందా.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



జీడిపప్పును తింటే శరీరంలో కొవ్వు పెరుగుతుందా.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ఝుంప్రవష చీబ్ం । జీడిపప్పు గురించి మాట్లాడేటప్పుడు చాలామంది అందులో ఫైబర్ తక్కువగా ఉంటుందని, దానిని తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని భావిస్తుంటారు. కానీ వాస్తవానికి జీడిపప్పు అనేక పోషక విలువలతో నిండి ఉంటుంది. వెన్నలాంటి మృదువైన రుచి కలిగిన ఈ గింజలు బ్రెజిల్‌లో పుట్టి, తర్వాత భారతీయ వంటకాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. నెయ్యిలో వేయించి, ఉప్పు కలిపి తిన్నా, పచ్చిగా తీసుకున్నా జీడిపప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే మితంగా తీసుకోవడం తప్పనిసరి.


జీడిపప్పుతోపాటు జీడిపండు కూడా అనేక పోషకాలను అందిస్తుంది. ఒక ఔన్స్ (సుమారు 28 గ్రాములు) పచ్చి జీడిపప్పులో సుమారు 155 కేలరీలు, 9.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 5.1 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. అలాగే విటమిన్ ఇ, విటమిన్ బి6 స్వల్ప మోతాదులో లభిస్తాయి. విటమిన్ కె, కాల్షియంతో పాటు జింక్, మెగ్నీషియం, కాపర్, ఫాస్పరస్, ఫోలిక్ యాసిడ్ వంటి ముఖ్యమైన ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉంటాయి.

విటమిన్ల శోషణకు..జీడిపప్పులో ఉండే ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్ల శోషణకు సహాయపడతాయి. పరిమిత మోతాదులో తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఉపయోగకరంగా ఉంటాయి. జీడిపప్పును క్రమం తప్పకుండా మితంగా తీసుకోవడం వల్ల రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. శరీరంలో కాపర్ లోపం ఏర్పడితే ఇనుము వినియోగం సరిగా జరగక రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. జీడిపప్పులో కాపర్ సమృద్ధిగా ఉండటం వల్ల ఈ లోపాన్ని నివారించడంలో దోహదపడుతుంది. క్యారెట్ కళ్లకు మేలు చేస్తుందని అందరికీ తెలిసిందే. అయితే జీడిపప్పు కూడా కంటి ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఉండే జియాజాంతిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ రెటీనాపై రక్షణ పొర ఏర్పరచి, సూర్యకిరణాలు, కాలుష్యం వల్ల కలిగే నష్టాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

అనేక మినరల్స్ కూడా..

జీడిపప్పు నుంచి తీసే నూనె చర్మ సంరక్షణలో కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే జింక్, మెగ్నీషియం, ఫాస్పరస్, ఇనుము వంటి ఖనిజాలు చర్మానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది తోడ్పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. జీడిపప్పులో కేలరీలు ఎక్కువగా ఉన్నప్పటికీ, సరైన మోతాదులో తీసుకుంటే బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుంది. జంతు కొవ్వులు, ప్రోటీన్లకు బదులుగా జీడిపప్పు వంటి వృక్షాధార ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్, శరీరంలో కొవ్వు పేరుకుపోవడం తగ్గే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులో ఉండే ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. అయితే జీడిపప్పును పచ్చిగా, ఉప్పు కలపకుండా తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు. జీడిపప్పును తినడం లేదా జీడినూనెను ఉపయోగించడం వల్ల జుట్టు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. ఇందులో ఉండే కాపర్ మెలనిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో జుట్టు రంగు, కుదుళ్ల బలం, మెరుపు మెరుగుపడే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# వ్యాయామంతో పాటు డైట్ పాటించినా షుగర్ రాకుండా ఆగదా? కొత్త పరిశోధనలో ఆసక్తికర విషయాలు!



ఈ రోజుల్లో చాలా మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. ముఖ్యంగా టైప్ -2 డయాబెటిస్‌తో సఫర్ అవుతున్నారు. అయితే, రక్తంలో షుగర్ లెవల్స్ అదుపు చేయడానికి వ్యాయామం, సరైన డైట్ ఫాలో అవ్వాలని నిపుణులు చెబుతారు. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఈ లైఫ్‌స్టైల్ అలవాట్లు పాటిస్తున్నప్పటికీ కొందరిలో టైప్ -2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు కనుగొన్నారు.

టైప్-2 డయాబెటిస్ అనేది శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడం లేదా ఉన్న ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్య. ఇన్నాళ్లూ టైప్-2 డయాబెటిస్‌ను నివారించడానికి సరైన పోషకాహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడమే ఉత్తమ మార్గాలుగా భావిస్తూ వచ్చాం. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఎంతో కాలంగా జీవనశైలి మార్పులు పాటిస్తూ, బరువు తగ్గినప్పటికీ కొందరిలో టైప్-2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు గుర్తించారు.డయాబెటిస్ రావడానికి కేవలం ఆహారం, వ్యాయామం మాత్రమే కాకుండా జన్యువులు (+వఅవ్ఙఎం), శరీరంలో కొవ్వు నిల్వ ఉండే విధానం వంటి అనేక ఇతర అంశాలు కూడా కారణమవుతాయని ఇది స్పష్టం చేస్తోంది. అయితే, డైట్, వ్యాయామం నిరుపయోగమని ఈ అధ్యయనం చెప్పడం లేదు. ఒకే రకమైన జీవనశైలి మార్పులకు వేర్వేరు వ్యక్తుల శరీరాలు వేర్వేరుగా స్పందిస్తాయని మాత్రమే తెలుపుతోంది. బరువు తగ్గిన తర్వాత చాలామందిలో బ్లడ్ షుగర్ కంట్రోల్, ఇన్సులిన్ సున్నితత్వం బాగా మెరుగుపడగా, మరికొందరిలో జీవక్రియల మార్పులు చాలా తక్కువగా కనిపిస్తాయి. అందువల్ల డయాబెటిస్ నివారణకు అందరికీ ఒకే రకమైన సూచనలు కాకుండా, ప్రతి ఒక్కరి శరీర తత్వాన్ని బట్టి వ్యక్తిగత సంరక్షణ అవసరమని ఈ అధ్యయనం సూచిస్తోంది.?'దేవుడే బలవంతంగా విశ్రాంతి ఇచ్చాడు'.. గాయంపై స్పందించిన రష్మిక మందన్నక్యాబినెట్‌ను విస్తరించిన కర్ణాటక సీఎం డీకే శివకుమార్... 20 మందికి ఛాన్స్.. పదవులు దక్కింది వీరికే హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ డేటా లీక్.. రోగుల పర్సనల్ వివరాలు బయటికి.. రంగంలోకి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. 63 శాతానికి పెరగనున్న డీఏ! మరి ఎంత జీతం ఉంటే ఇప్పుడు ఎంత పెరుగుతుంది? దీర్ఘకాలిక బరువు తగ్గుదల, జీవనశైలి మార్పులపై వ్యక్తుల అధ్యయనం చేశారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1 కోటి బీమా చెక్కు..!

**- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్**
**- కుటుంబ సభ్యులకు అందజేసిన డీజీపీ సీవీ ఆనంద్**




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై అనంతరం మృతి చెందిన రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వి. చరణ్‌కుమార్ కుటుంబానికి తెలంగాణ పోలీసు శాఖ అండగా నిలిచింది. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.1 కోటి విలువైన బీమా చెక్కును అందజేశారు. మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన 2018 బ్యాచ్ కానిస్టేబుల్ చరణ్‌కుమార్ ఈగల్ ఫోర్స్‌లో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. 2025 సెప్టెంబర్ 22-23 అర్ధరాత్రి విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని దేవార్కర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో కుడికాలు, తలకు తీవ్ర గాయాలు కావడంతో మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వైద్యుల సూచనల మేరకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించగా, చికిత్స అనంతరం 2025 అక్టోబర్ 28న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే ఆయన అకస్మాత్తుగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే కుటుంబ సభ్యులు మళ్లీ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయన మృతి చెందినట్లు ప్రకటించారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ షాండిల్య, ఎస్పీ రఘువీర్, అదనపు ఎస్పీ కృష్ణమూర్తి తదితర అధికారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సమన్వయం చేసి బీమా క్లెయిమ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ చరణ్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పోలీసు శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

# బీరప్ప స్వామి దేవాలయం కూల్చివేత దారుణం

**- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆగ్రహం**
**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరిక**
**- వందల ఏళ్ల చరిత్ర ఉన్న బీరప్ప దేవాలయం కూల్చివేతపై ఆవేదన**
**- దేవాలయ పిల్లర్లు, స్టీల్ తొలగించడం భక్తుల మనోభావాలకు దెబ్బ**
**- సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో భూములపై అక్రమాల ఆరోపణలు**
**- భూమి అమ్మకపోయినా రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్న**
**- లేఅవుట్లకు అనుమతుల ముందు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**
**- ధనవంతుల మాటలు విని ప్రజలకు అన్యాయం చేయొద్దని అధికారులకు సూచన**
**- దేవాలయాలపై దాడులు సహించబోమన్న మాజీ ఎమ్మెల్యే**
**- ప్రజల్లో నమ్మకం కలిగేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**





**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 03 :**షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణాలను కూల్చివేయడం పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత వై. అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన సంఘటన స్థలాన్ని సందర్శించి కూల్చివేసిన దేవాలయ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు ఆయన వెంట పాల్గొన్నారు.దేవాలయం కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన అంజయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం చేయడం తప్పు కాదని, కానీ ప్రజలను, రైతులను భయభ్రాంతులకు గురిచేసి మోసపూరితంగా భూములను స్వాధీనం చేసుకుని లేఅవుట్లు వేయడం దారుణమని అన్నారు. ఫరూక్‌నగర్ ప్రాంతంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన బీరప్ప గడ్డ, కురుమ కులస్థుల ఇష్టదైవమైన బీరప్ప స్వామి దేవాలయాన్ని కూల్చివేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పట్టపగలు దేవాలయాలను కూల్చివేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. తమ తాతలు, తండ్రుల కాలంలో నిర్మించిన దేవాలయాన్ని నేడు కూల్చివేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి సంబంధించిన పిల్లర్లు, స్టీల్ సామగ్రిని కూడా దౌర్జన్యంగా తొలగించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని అన్నారు.

**- వెంచర్ భూములపైనా అక్రమాల ఆరోపణలు**

సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో పలువురు రైతుల భూములను కూడా అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు తన దృష్టికి వస్తోందని అంజయ్య యాదవ్ ఆరోపించారు. పక్కనే ఉన్న రైతు తన భూమిని అమ్మకపోయినా, రిజిస్ట్రేషన్ చేయించకపోయినా ఆ భూమిని కూడా లేఅవుట్ చేసినట్టు ఉందని, ఇలాంటి అక్రమాలు ఎన్ని జరిగాయో అధికారులు విచారణ చేసి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

**- అధికారుల నిర్లక్ష్యమే కారణం**

వెంచర్లకు లేఅవుట్ అనుమతులు మంజూరు చేసే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా ధనవంతులు చెప్పిన మాటలు నమ్మి ప్రజలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.

**- పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి**

బీరప్ప దేవాలయం కూల్చివేత ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయడమే కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అసహనం, ఆగ్రహం పెరిగి ఆందోళనలు చెలరేగే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు తలెత్తక ముందే ప్రభుత్వం, పోలీసులు స్పందించాలని కోరారు.

దేవాలయాలపై దాడులు జరిగితే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించిన ఆయన, భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ అధికారులు కూడా సంఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

**- న్యాయపోరాటంతో పాటు ప్రజా ఉద్యమం కూడా**

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో న్యాయపరంగా పోరాటం చేయడంతో పాటు అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని కూడా చేపడతామని స్పష్టం చేశారు. కొంతమంది రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో లేఅవుట్లు వేస్తున్నారని, ఇలాంటి అక్రమ పద్ధతుల్లో కొందరు సిద్ధహస్తులుగా మారారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. చివరగా, దేవాలయాలపైనే ఇలాంటి దాడులు జరిగితే ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతారని, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. లేదంటే సమాజంలో ఘర్షణలకు దారితీసే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, ప్రభుత్వం, పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అందే బాబాయ్య, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్ ఎస్పీ శివ, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, బిక్షపతి, చెర్క శివ, పాండు, సాయి తదితరులు, కుర్వ సంఘం నాయకులు పాల్గొన్నారు.


# అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

**- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు.**
**- జర్నలిస్టుల హక్కులకు మరోసారి న్యాయస్థానం అండ.**
**- ఇది మా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల విజయం.**
**- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.**





**ఆదాబ్ హైదరాబాద్, ఖమ్మం/హైదరాబాద్ :**రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీ.ఎం.ఏ.సీ)ల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు స్పష్టం చేసింది. అన్ని అర్హతలున్న టీడబ్ల్యూజేఎఫ్ కు అక్రెడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలైన రిట్ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా పలుమార్లు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయవాదులు, పిటిషనర్ తరఫున న్యాయవాదులు తమ వాదనలు కోర్టు ముందు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం సోమవారం తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.



ఈ తీర్పుతో రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు అధికారిక ప్రాతినిధ్యం లభించే మార్గం సుగమమైంది. జర్నలిస్టు సంఘాల మధ్య సమాన అవకాశాలు, పారదర్శకత, న్యాయబద్ధమైన ప్రాతినిధ్యానికి ఈ తీర్పు దోహదపడుతుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైకోర్టు తీర్పును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ పోరాటానికి ఇది న్యాయపరమైన విజయమని పేర్కొంది. ఈ తీర్పును వెంటనే అమలు చేసి, అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు. ఈ తీర్పు భవిష్యత్తులో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. న్యాయం, ధర్మం తమవైపు ఉందని, హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ సంఘం సభ్యుల విజయం అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.

# జంతర్‌మంతర్ నిరసనల్లో విద్యార్థుల కంటే పంక్చర్, తాళాల పని చేసేవారే ఎక్కువ

**న్యూ ఢిల్లీ :** జంతర్ మంతర్ వద్ద పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలపైబీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆందోళనలో పాల్గొన్న వారిలో విద్యార్థుల కంటే పంక్చర్ మరమ్మతులు చేసే వారు, తాళాల పనివారు ఎక్కువ మంది ఉన్నారని బీజేపీ సీనియర్ నేత మాజీ ఎంపీ రమేశ్ బిధూరి ఆరోపించారు. దక్షిణ దిల్లీలోని తుగ్లకాబాద్‌లో నిర్వహించిన జెన్– జెడ్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. జంతర్‌మంతర్‌లో జరిగిన నిరసనకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునిచ్చిందని రమేశ్ పేర్కొన్నారు. అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ నిర్వహించిన ఆందోళనకు విద్యార్థులను తప్పుదారి పట్టించారని ఆరోపించారు. అక్కడ విద్యార్థుల కంటే పంక్చర్ వేసే వారు, తాళాల పనివారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వ్యాఖ్యనించారు. నిరసన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన కుటుంబ సభ్యులపై కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలను కూడా బిధూరి తీవ్రంగా తప్పుబట్టారు. భారత ముద్దు బిడ్డలు ప్రధాని మోదీ, ఆయన కుటుంబం గురించి అలాంటి భాష మాట్లాడగలరా అని అన్నారు. అలాంటి పదజాలం ఉపయోగించిన వారు ఎవరో ప్రజలే ఆలోచించాలని



తెలిపారు.'జెన్–జెడ్‌ను తప్పుదారి పట్టించారు'నీట్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కొందరు సంఘ విద్రోహ శక్తులు జెన్–జెడ్ యువతను తప్పుదారి పట్టించి జంతర్‌మంతర్‌కు తీసుకొచ్చారని రమేశ్ బిధూరి ఆరోపించారు. జులై 20న పార్లమెంట్ పై దాడి చేయడానికి దేశంలో అశాంతి సృష్టించడానికి ప్రయత్నించారు పేర్కొన్నారు. దారి తప్పిన యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గత 12 ఏళ్లల్లో దేశంలో ఏం జరిగిందో, అంతుకు ముందు పరిస్థితి ఎలా ఉండేదో జెన్?– జెడ్?కు తెలియజేయాలని అన్నారు. వారిని సరైన దిశలో నడిపించాలని తెలిపారు.ప్రధాని క్షమాభిక్షకు పిలుపుఇదిలా ఉండగా, ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో జంతర్‌మంతర్ నిరసన విడుదల చేసిన వీడియోలో జంతర్‌మంతర్ సందర్భంగా తనపై, తన దివంగత తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తనను బాధించాయని పేర్కొన్నారు. జంతర్ మంతర్‌లో ఏం జరిగిందన్నది ప్రపంచం, యావద్దేశం చూశాయని, కొంతమంది ఆకతాయి పిల్లలు దుర్భాషలకు దిగారని తెలిపారు. వారు మాట్లాడిన మాటలు సభ్య సమాజానికి తగినవి కావని చెప్పారు. అయితే అలాంటి వ్యాఖ్యలు చేసిన యువతను దారి తప్పిన పిల్లలుగా అభివర్ణించారు. అయితే ఇలా దూషించడం ఏ సమస్యకూ పరిష్కారం కాదని ప్రధాని మోదీ చెప్పారు. చిన్న వయసులో తప్పులు జరుగుతుంటాయని, ఆ వయసు వాటిని సరిదిద్దుకునే అవకాశాన్ని కూడా ఇస్తుందని తెలిపారు. కోపం లేదా ప్రతీకారం సమస్యకు పరిష్కారం కాదని, వారిని కోర్టుల చుట్టూ తిప్పడం, వేధించడం వల్ల పరిస్థితులు మారవని పేర్కొన్నారు. వారిని క్షమించాలనుకు ంటున్నాన ని చెప్పారు. సమాజం కూడా అదే దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. మనమంతా కలిసి భారత్ అభివృద్ధి కోసం పనిచేద్దామని ప్రధాని మోదీ తన సందేశంలో పిలుపునిచ్చారు.నిరసనల సమయంలో ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలపై గత వారంలో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును దర్యాప్తు కోసం దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఫిర్యాదుదారు ప్రకారం, ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, అవి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని ఆరోపించారు.

# మరో పేపర్ లీక్.. స్టూడెంట్స్‌కు కాక్రోచ్ జనతా పార్టీ మద్దతు



**ఝార్ఖండ్ :** పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగ ా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటిం చింది. దేశరాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యా ర్థుల నిరసనలు మిన్నంటాయి. ఒక విద్యార్థి ఇప్పటికే నిరాహార దీక్షకు దిగినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిసు ్తన్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహాతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభి ంచారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహాతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థుల మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్స్‌కు ఆమోదం తెలిపే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో టీడీపీఎల్ ద్వారా జరిగిన పరీక్షలను సమీక్షిం చాలని డిమాండ్ చేశారు.ఏ ఎగ్జామ్‌లోనైనా పేపర్ లీక్ జరుగుతూనే ఉందని ఒక విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయాలపై సీఎం హేమంత్ సోరెన్ తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అవకతవకలపై దర్యాప్తు జరపాలని కోరారు. ఈ నిరసనలపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. తాను ఝార్ఖండ్ విద్యార్థులతో మాట్లాడినట్టు చెప్పారు. విద్యార్థులకు సీజేపీ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు.

# లైంగిక వేధింపుల కేసు.. కేంద్రంపై ప్రియాంక గాంధీ విమర్శలు

**ఢిల్లీ, ఆగస్టు 3:** మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య (అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, మాజీ డబ్ల్యూఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌లను లైంగిక వేధింపుల కేసులో కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై ఇవాళ (సోమవారం) మీడియాతో మాట్లాడిన ప్రియాంక.. మహిళల భద్రత, సాధికారత గురించి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు గొప్పలు చెప్పుకొంటుంటే, మరోవైపు ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.'ఒకవైపు యువతకు అండగా ఉన్నామని, మహిళా సాధికారత, మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడుతారు. మరోవైపు ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి' అని ప్రియాంక గాంధీ అన్నారుఅటు, కాంగ్రెస్



సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేవనెత్తుతున్న అంశాలపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆరోపించారు. ప్రత్యేకంగా.. కేంద్ర హోంమ ంత్రి పార్లమెంట్‌కు హాజరుకాకపోవడాన్ని ప్రశ్ని ంచిన ఆయన, గత పార్లమెంట్ సమా వేశాల్లో చురుకుగా పాల్గొన్న హోంమంత్రి ఈసారి ఎందుకు సభకు రావడం లేదని నిలదీశారు.

# 'రోడ్లపై నడిచేందుకు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయండి'

**న్యూ ఢిల్లీ :** దేశంలోని ప్రతి రహదారిపై పాదచారులు సురక్షితంగా నడిచేందుకు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాదచారుల కోసం కేటాయించిన ప్రదేశం ఆక్రమణలకు గురికాకుండా, వాహనాల రాకపోకల మార్గం నుంచి స్పష్టంగా వేరు చేసి గుర్తించాలని పేర్కొంది. ఈ అంశంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్‌కు కీలక సూచనలు చేసింది.'ఎక్కడ రహదారి ఉటే అక్కడ పాదచారుల కోసం ప్రత్యేక స్థలం కూడా ఉ ండాలి. భారీగా నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. తాడు లేదా ఇతర తాత్కాలిక గుర్తులతోనైనా పాదచారుల మార్గాన్ని స్పష్టంగా గుర్తించండి. ఆ స్థలంలో ఎలాంటి ఆక్రమణలు



జరగకుండా చర్యలు తీసుకుండి. పాదచారులు తమ కోసం కేటాయించిన మార్గంలో వాహనాల భయం లేకుండా స్వేచ్ఛగా నడిచే పరిస్థితి కల్పించాలి' అని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందుకు రెండు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఫుట్?పాత్?పై నడవడం ప్రాథమిక హక్కేజూన్ 19న సుప్రీంకోర్టు ఈ అంశంపై చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ప్రత్యేకంగా గుర్తించిన ఫుట్‌పాత్‌పై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని తేల్చిచెప్పింది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి) కింద కల్పించిన స్వేచ్ఛగా సంచరించే హక్కుతో పాటు, ఆర్టికల్ 21లోని జీవించే హక్కులో కూడా పాదచారుల భద్రత భాగమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అలాగే, ప్రత్యేకంగా గుర్తించిన పాదచారుల మార్గాల్లో మోటారు వాహనాల కంటే పాదచారుల హక్కుకే ప్రాధాన్యం ఉంటుందని తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తాజా ఆదేశాలతో దేశవ్యా ప్తంగా పాదచారుల భద్రత, ఫుట్‌పాత్‌ల పరిరక ్షణపై దృష్టి సారించే అవకాశం కనిపిస్తోంది.

# విద్యార్థులపై లాఠీఛార్జ్ రామాలయ విరాళాల చోరీపై అమిత్ షా జవాబు చెప్పాలి

**న్యూ ఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సమావేశాలకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేతలు సోమవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. విద్యార్థులపై పోలీసు లాఠీఛార్జి, రామాలయ విరాళాల చోరీ అంశాలపై అమిత్ షా జవాబుచెప్పాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ ప్రవేశ ద్వారం వద్ద కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్? యాదవ్‌తో సహా పలువురు విపక్ష నేతలు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. "అమిత్ షా పార్లమెంట్‌కు ఎందుకు గైర్హాజరు అవుతున్నార", "అమిత్ షా జవాబ్ దో", "అమిత్ షా ఎక్కడికి వెళ్లారు" లాంటి పలు ప్రశ్నలు ఉన్న బ్యానర్లను ప్రదర్శించారు. మరోవైపు అయోధ్య రామమందిర విరాళాల చోరీ అంశంపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విపక్ష నేతలు తీవ్ర విమర్శలు చేశారు. "చందా చోర్– గద్దీ చోడ్" (విరాళాల దొంగ, సింహాసనం వదిలి వెళ్లు) అనే నినాదం ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారుఅమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే: ఖర్గేపరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై జరిపిన లాఠీ ఛార్జ్, పెల్లెట్ గన్ గురిపెట్టడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్?కు వచ్చి వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే సోమవారం డిమాండ్ చేశారు. అలాగే ప్రధానమంత్రి పర్యవేక్షణలో ట్రస్ట్ ఉ న్నప్పటికీ, శ్రీరామ మందిరానికి ఇచ్చిన విరాళాలు ఎలా చోరీకి గురయ్యాయో నరేంద్ర మోదీ చెప్పాలని అన్నారు. ఖర్గేతోపాటు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీకి చెందిన ధర్మేంద్ర యాదవ్?, టీఎంసీ నేత మహువా మొయిత్రా, సాగరిక ఘోష్ ఎన్‌సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్?, అరవింద్ గాంధీ కూడా ఇదే విధమైన డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని, పరీక్షల్లో సంస్కరణలు తేవాలని డిమాండ్ చేస్తూ సీజేపీ నాయకత్వంలో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జులై 20న 'సంసద్ ఛలో' కార్యక్రమాన్ని విద్యార్థులు చేపట్టారు. వాళ్లను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలు, బాష్పవాయు ప్రయోగం చేశారు. ఈ క్రమంలో చెలరేగిన ఘర్షణ వల్ల విదాచెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలు, ్యర్థులతో పాటు, పోలీసులు కూడా గాయపడ్డారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్? షా పార్లమెంట్?లో సమాధానం చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తోంది.పార్లమెంట్ ఎదుట ఒక వ్యంగ్యాత్మకమైన స్కిట్ వేశారు. అందులో రాహుల్ గాంధీ కూడా అతిథి పాత్రలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాటు పప్పూ యాదవ్?పై దాడి జరిగిందనే వార్తలు వచ్చాయి. ఈ తరుణంలో జరుగుతున్న పార్లమెంట్ 11వ రోజు సమావేశా లకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుకాగా, సోమవారం కేంద్రం 'విదేశీ విరాళాల నియంత్రణ చట్టం' (ఎఫ్?సీఆర్?ఏ) సవరణ బిల్లును ప్రవేశపెట్టవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇది అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి వాడివేడి వాదనలకు దారితీసే అవకాశం ఉంది. అయితే ప్రతిపాదిత ఎఫ్?సీఆర్?ఏ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకుంటోందా? అనే విషయం తనకు తెలియదని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్? అన్నారు. అయితే తాము నిరంతరం లేవనెత్తుతున్న అంశాలపై హోంమంత్రి అమిత్? షా ప్రకటన చేయాలని కోరుతూ ప్రతిపక్షం ఒత్తిడిని కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు."అధికార పక్షం ఎఫ్?సీఆర్?ఏ బిల్లును ప్రవేశపెడుతున్నారో లేదో నాకు తెలియదు. దాని గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. చూద్దాం. విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జ్, కాల్పుల ఘటనకు సంబంధించి హోం మంత్రి వివరణ ఇవ్వాలనే అంశాన్ని మేము లేవనెత్తుతాం" అని వేణుగోపాల్ అన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ (సోమవారం) ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ప్రధాన న్యాయమూర్తితో కలిపి 34 నుంచి 38కి పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు ఆమోదం పొందింది. ఆర్డినెన్స్ జారీని వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది.సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు–2026ను సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దాని గురించి వివరించారు. అనంతరం బిల్లుపై సభ్యులు మాట్లాడాలని సభాపతి ఓం బిర్లా కోరినప్పటికీ, విపక్షాల నినాదాలు కొనసాగడంతో బిల్లును ఓటింగ్‌కు పెట్టారు. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు–2026కు సభ ఆమోదం తెలిపింది. ఇటీవల జనన, మరణాల నమోదు చట్ట సవరణ బిల్లు కూడా లోక్‌సభలో చర్చ లేకుండానే ఆమోదం పొందింది. తాజా బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభను స్పీకర్ వాయిదా వేశారు.

# ఇరాన్‌పై యుద్ధాన్ని కొనసాగించొద్దు.. ట్రంప్‌ను సౌదీ అరేబియా ఎందుకు ఆపుతోంది

**అమెరికా :** ఇరాన్‌పై దాడులకు తాత్కాలిక విరామం ఇచ్చి చర్చలు సాగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించుకున్నారు. ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక సౌదీ అరేబియా ఒత్తిడి కూడా పని చేసినట్టు సమాచారం. ఉద్రిక్తతలను మరింత పెంచవద్దని ట్రంప్‌నకు సౌదీ అరేబియా విజ్ఞప్తి చేసింది. యుద్ధాన్ని మరింత విస్తరించడం వల్ల గల్ఫ్ ప్రాంత భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారంఇరాన్ చమురు, ఇంధన మౌక సదుపాయాలపై అమెరికా భారీ దాడులు చేస్తే, గల్ఫ్ దేశాల చమురు క్షేత్రాలు, రిఫైనరీలు, నౌకాశ్రయాలు, ఇతర కీలక మౌలిక ఎ ఇంధన మౌక సదుపాయాలపై అమెరికాదుపాయాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని సౌదీ భయపడుతోంది. అదే జరిగితే ప్రాంతీయ భద్రతతో పాటు ప్రపంచ ఇంధన మార్కెట్లపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని సౌదీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్‌నకు సర్ది చెప్పేందుకు సౌదీ యువరాజు ప్రయత్నించారు. దెబ్బతింటుంది.

# సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూ ఢిల్లీ :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే కీలక బిల్లుకు లోక్‌సభ సోమవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న మొత్తం 34 మంది న్యాయమూ ర్తుల సంఖ్యను 38కు పెంచే ఉద్దేశంతో తీసుకొచ్చిన సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు–2026ను విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. దీంతో ఈ ఏడాది మే నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో



కీలక ముందడుగు పడింది.లోక్‌సభ సమావేశం ప్రారంభమైనప్పటి నుంచే ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం, అయోధ్య రామాలయంలో భక్తుల విరాళాల చోరీ ఆరోపణలు, విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జ్ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం సజావుగా సాగలేదు. పలుమార్లు సభను వాయిదా వేయాల్సి వచ్చింది. మధ్యాహ్నం అనంతరం సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోకి వెళ్లకుండా నినాదాలు కొనసాగించారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును సభలో ప్రవేశపెట్టి దాని ఉద్దేశాన్ని సంక్షిప్తంగా వివరించారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# రైతులకు శుభవార్త.. ఖరీఫ్ పంటల బీమా గడువు పొడిగింపు



**అమరావతి, ఆగస్టు 3 :** రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రూ.1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ సర్కార్ వివరించింది. ఇప్పటికి కూడా నమోదు చేసుకోని రైతులు వెంటనే బీమా నమోదు చేసుకోవాలని సూచించింది. సాగు చేసిన ప్రతి ఎకరానికి బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. బ్యాంకులు, సీఎస్సీ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, చీజక్రా మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

# కోనసీమ లంకల్లో కన్నీళ్లు - ఇంకా జలదిగ్బంధంలోనే పలు గ్రామాలు


**కోనసీమ జిల్లా:** ఎగువ నుంచి గోదావరి ప్రవాహం క్రమేపి తగ్గుతున్నా కోనసీమ లంక గ్రామాల్లో మాత్రం వరద కన్నీళ్లు తెప్పిస్తోంది. గోదావరి, వృద్ధ గోదావరి, వశిష్ట, వైనతేయ నదీపాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో అనేక లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరి కొన్ని లంక గ్రామాల్లో ఇళ్లను గోదావరి చుట్టుముట్టింది. వరదలో వాణిజ్యపంటలు దెబ్బతిని రైతులు లబోదిబోమంటున్నారు. ముంపు ప్రాంతాల్లో సహాయక శిబిరాలు: గోదావరి శాంతిస్తోంది. భద్రాచలం వద్ద నిన్న 55 అడుగులను దాటి ప్రవహించిన వరద ఈరోజు 45 అడుగుల దిగువకు చేరింది. క్రమంగా ఉద్ధృతి తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద 10 లక్షల క్యూసెక్కులకు పైగా వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలు మాత్రం



ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. అనేక లంక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ముంపు ప్రాంతాల్లో సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముంపు బారిన లంక గ్రామాలు : కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో లంక గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. గురజాపులంక వెళ్లే ప్రధాన రహదారి నీట మునిగింది. కూనలంక, లంకాఫ్ ఠాణేలంక, లంకాఫ్ గేదెల్లంకలో అంతర్గత రహదారులు వరదలో కలిసిపోయాయి. ఇళ్లను గోదావరి చుట్టుముట్టింది. కొబ్బరితోటలో నిలువ ఉంచిన కొబ్బరిని రైతులు గట్లకు తరలించారు. పి.గన్నవరం మండలం జి.పెదపూడిలంక వద్ద వశిష్ట గోదారి నదిపై నిర్మిస్తున్న వంతెనను తాకుతూ వరద ప్రవహిస్తోంది. జి.పెదపూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడి లంక గ్రామాల ప్రజలు పడవలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు. ఊడిమూడి ఏటిగట్టు దిగవన. గోదావరి పోటెత్తడంతో పేదల పూరి గుడిసెలు మునిగిపోయాయి. గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ గోదావరి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. కనకాయలంక, అయోధ్యలంక, మర్రిమూలపుచ్చలంక, రావిలంక, ఆనగారిలంక, పెదమలంక, ఉడిమూడిలంక, జి.పెదపూడిలంక, బూర్గులంక, అరిగెలవారిపేట, అద్దంకివారిలం క, అయినవేల్లిలంక వీరవల్లిపాలెం గ్రామాల ప్రజలు మర పడవలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు. పడవలపై రాకపోకలు: కోనసీమ జిల్లా అయినవిల్లి, కొత్తపేట, కపిలేశ్వరపురం మండలాల్లోని గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి దీంతో రాకపోకలు స్తంభించాయి. అయినవిల్లిలోని లంక గ్రామాలతో పాటు కొత్తపేట మండలం వానపల్లిలంక, కపిలేశ్వరపురం మండలం అద్దంకివారిలంక ప్రాంతాల్లో గోదావరి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో స్థానికులు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. ముక్తేశ్వరంలోని ఎదురుబిడియం కాజ్వేను వరద ముంచెత్తింది. రెవెన్యూ అధికారులు పడవల్ని ఏర్పాటు చేశారు. వరద ఉద్ధృతి తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మార్కెట్లో నకిలీ 'వైజాగ్ టీఎంటీ' కడ్డీలు - ఆర్ఐఎన్ఎల్ హెచ్చరిక

**అమరావతి, ఆగస్టు 3 :** సొంతింటి కలను నిజం చేసుకునేందుకు ఇల్లు కడుతున్నారా? భవన నిర్మాణాలకు వాడే స్టీల్ కొనుగోలు చేస్తున్నారా? అయితే మీరు కచ్చితంగా అప్రమత్తం కావాల్సిందే. మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన, నమ్మకమైన బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ' పేరుతో నకిలీ స్టీల్ కడ్డీలు విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి. ఈ మేరకు విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి (విశాఖ స్టీల్ ప్లాంట్) చెందిన కార్పొరేట్ సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఖాతాదారులకు, ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. నకిలీ ఉత్పత్తుల పట్ల ప్రజలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నాసిరకం ప్యాకింగ్ : విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన ప్రతిష్టాత్మక బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ'. దీనికి మార్కెట్లో ఎంతో విశ్వసనీయత ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వైజాగ్ టీఎంటీ పేరుతో నకిలీ, నాసిరకం స్టీల్ కడ్డీలను విక్రయిస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చింది. ప్యాకింగ్



విషయంలోనూ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. అచ్చం వైజాగ్ స్టీల్ తరహాలోనే ప్యాకింగ్ చేస్తూ మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి మోసపూరిత ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ప్రమాదంలో భవనాల భద్రత : ఇల్లు, వాణిజ్య దాయాలు లేదా ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణంలో స్టీల్ పాత్ర అత్యంత కీలకం. నకిలీ బ్రాండ్లతో వస్తున్న నాసిరకం స్టీల్ కడ్డీలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండవు. ఇవి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉంటాయి. వీటిని వాడటం వల్ల నిర్మాణాల భద్రత, బలం దెబ్బతింటాయి. భవిష్యత్తులో భవనాలు కూలిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. మన్నిక లేని ఈ నకిలీ కడ్డీలను కొనుగోలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. 'అసలైన వైజాగ్ టీఎంటీని మాత్రమే కొనండి' : వినియోగదారులు, కాంట్రాక్టర్లు స్టీల్ కొనుగోలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. కేవలం ఒరిజినల్ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. ప్రతి అసలైన టీఎంటీ కడ్డీపై 'వైజాగ్ టీఎంటీ' అనే బ్రాండ్ పేరు స్పష్టంగా ముద్రించి ఉంటుంది. కొనుగోలు చేసే సమయంలో ప్రతి కడ్డీపై ఈ మార్కు ఉందో లేదో ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. నమ్మకమైన, అధికారిక డీలర్ల వద్ద మాత్రమే స్టీల్ కొనుగోలు చేయడం ఉత్తమమని సంస్థ సూచిస్తోంది. సందేహాలుంటే ఇక్కడ సంప్రదించండి : కొనుగోలుదారులు తాము కొంటున్న స్టీల్ అసలైనదో, నకిలీదో తెలుసుకోవడానికి ఆర్ఐఎన్ఎల్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఒరిజినల్ ఉత్పత్తుల కొనుగోలు కోసం లేదా నకిలీ ఉత్పత్తుల నిర్ధారణ కోసం దగ్గర్లోని ఆర్ఐఎన్ఎల్ బ్రాంచ్ ఆఫీసు లేదా మార్కెటింగ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. బ్రాంచ్ సేల్స్ ఆఫీసుల వివరాలు, సంబంధిత అధికారుల కాంటాక్ట్ నంబర్లను సంస్థ అధికారిక వెబ్ సైట్ పొందుపరిచారు. ఈ వెబ్ సైట్ లోని 'మార్కెటింగ్' విభాగంలోకి వెళ్లి 'నెట్ వర్క్' ఆప్షన్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డీజీఎం జే. ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# అలర్ట్.. రానున్న మూడు గంటల్లో ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు



**అమరావతి, ఆగస్టు 3 :** రానున్న మూడు గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగుపాటుతో కూడిన వర్షాలు (పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే విజయనగరం, విశాఖపట్నం, అల్లూరిసీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆరెంజ్ అలర్ట్ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వానలు పడతాయని వెల్లడించారు. అరకు, చింతపల్లె, నర్సీపట్నంలో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. యలమంచిలి, అనకాపల్లి, విశాఖపట్నం పరిసరాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, మన్యం, కాకినాడకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు చేశారు. ఏలూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. ఎల్లో అలర్ట్ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన వానలు కురుస్తాయని తెలిపారు. , పిడుగులు పడే సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సుభాశ్ చొరవ.. ఆ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి శస్త్రచికిత్స

**అమరావతి, ఆగస్టు 3 :**




ఫ్యాన్‌కోనీ అనీమియాతో బాధపడుతున్న బాలుడికి అండగా ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాశ్ నిలిచారు. రూ.20 లక్షల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. హైదరాబాద్ బసవతారకం ఆస్పత్రిలో చరణ్ తేజ పవన్‌కు శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. బోన్ మ్యారో దాత నుంచి సేకరణ ప్రక్రియ విజయవంతమైంది. పేద కుటుంబానికి సహాయం అందించేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దాతలు, సేవా సంస్థల సహకారంతో చికిత్సకు నిధులను మంత్రి సుభాశ్ సమీకరించారు. సహారా హెల్త్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ నుంచి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చికిత్సలో భాగమైన వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చరణ్ తేజ పవన్ పూర్తిగా కోలుకోవాలని భగవంతుడిని మంత్రి సుభాశ్ ప్రార్థించారు.

# అత్యాధునిక సదుపాయాలు - అనుభవజ్ఞులైన వైద్యులు

**రాజమహేంద్రవరంబీ** కార్పొరేట్ హంగులు, అత్యాధునిక సదుపాయా లు, అనుభవజ్ఞులైన వైద్యులు కంటికి రెప్పలా చూసుకునే సిబ్బంది. ఈ మాటలు వింటుంటే అదేదో ప్రైవేటు ఆసుపత్రి అనిపిస్తోంది కదూ? రాజమహేంద్రవరంలో కార్మికలోకానికి వైద్యం కోసం ఈఎస్ఐసీ ఆస్పత్రుల్లో కల్పిస్తున్న సేవలివి. పైసా ఖర్చు లేకుండా పేద కుటుంబాలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్న ఆసుపత్రిపై ఈటీవీ భారత్ ప్రత్యేక కథనంఅత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అధునాతన ప్రయోగశాల లు, లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన స్కానింగ్ యంత్రాలు, విశాలమైన వార్డులు. కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా రాజమహేంద్రవరంలోని ఈఎస్ ఐసీ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించారు. శ్రమ జీవుల ఆరోగ్య పరిరక్షణను ప్రాధాన్యత ఇస్తున్న కూటమి సర్కారు, రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్?ఐసీ ఆస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా నిర్మిస్తోంది. 100 పడకలతో : గతంలో 50పడకల ఆస్పత్రి ఉండగా అది శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని కూల్చివేసి అదే ప్రాంతంలో రూ.75 కోట్లతో 100 పడకలతో అధునాతన సదుపాయాలతో ఆస్పత్రి నిర్మించారు. కార్పొరేట్ స్థాయిలో ఎల్?ఈడీ దీపాల వెలుగులు సౌకర్యవంతమైన లిఫ్టులు నిరంతరం కాపలా కాసే నిఘా నేత్రాలు అందుబాటులో ఉండటంతో కార్మికులు ఆనందం వ్యక్తం



చేస్తున్నారు?"ఫెసిలిటీస్ అవి అన్నీ బాగానే ఉన్నాయి. ఫ్రీ ట్రీట్మెంట్. బాగా చూస్తున్నారు. ఫుడ్ కూడా బాగుంది. సమయానికి నర్సులు వచ్చి చెకప్ బాగా చేస్తున్నారు. ?ఎముకలకు సంబంధించింది, గర్భిణులకి, మొత్తం అన్నీ వైద్యం అందిస్తున్నారు. టెస్టులు అన్నీ ఫ్రీగా చేస్తారు. మంగళవారం, శుక్రవారం మొత్తం అందరూ డాక్టర్లు ఉంటారు. ఇక్కడ జాయిన్ అయిన వాళ్లకి కూడా పొద్దున టిఫిన్, పాలు, మధ్యాహ్నం భోజనం, గుడ్డు, అరటిపండు, మళ్లీ , అరటిపండు, భోజనం ఇస్తున్నారు."–సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఆసుపత్రి ప్రాంగణంలో అడుగు పెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడుతోంది. దీంతోపాటు రోడ్లు, వాకింగ్ కౌంటర్ దగ్గర రోగులు వారి కుటుంబసభ్యులు కూర్చొనేందుకు సౌకర్యవంతమైన కుర్చీలతోపాటు సెంట్రల్ ఏసీ ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో అత్యాధునిక యంత్రాలు, ల్యాబ్‌లు, స్కానింగ్ యంత్రాలతో వైద్యం అందటంపై కార్మికుల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రోగితోపాటు సహాయకుడికీ ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఎముకలు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, కళ్లకు చెందిన వైద్య నిపుణులు సహా మహిళలు, చంటి పిల్లల కోసం ప్రత్యేక వార్డులున్నాయి. తూర్పుగోదావరి జిల్లా సహా పరిసర ప్రాంతాల నుంచి లక్షా 50 వేల మంది కార్మికులకు ఈ ఆసుపత్రి కొండంత ధైర్యాన్ని కల్పిస్తోంది."కార్మికుడి ఆరోగ్యం, కార్మికుడి భద్రత అత్యంత ప్రతిష్టాత్మకంగా మేము తీసుకుంటున్నాం. సుమారు 1987లో 50 బెడ్డెడ్ హాస్పిటల్?గా ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ ఇప్పుడు అప్గ్రేడ్ చేసి 100 బెడ్ హాస్పిటల్ కింద చేశాం. సుమారు 1,50,000 స్క్వేర్ ఫీట్ బిల్డప్ ఏరియాలో కట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో 150 ఉన్న ఓపీ, ఈరోజు 450 ఓపీ వరకు కూడా రావడం జరిగింది."–

# నాయకుల ప్రసంగాలు సమాజాన్ని రెచ్చగొట్టేలా కాకుండా, వృద్ధిలోకి తెచ్చేలా ఉండాలి

**అమరావతి, ఆగస్టు 3 :** యువత ప్రతి చిన్న విషయానికీ క్షణికావేశాల కు, ఆకర్షణలకు లోనుకావొద్దని, ఉద్రేకంగా ఉన్నప్పుడు చేసే పనులు జీవితాన్ని నాశనం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విద్య, నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొని పోలీసు రికార్డులకెక్కితే అది జీవితంలో ఒక 'బ్లాక్ డాట్' గా మిగిలిపోయి భవిష్యత్తు ముగిసిపోతుందని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో తప్పు చేసిన వారిని సులువుగా గుర్తిస్తారని, యువతపై వారి కుటుంబాలు పెట్టుకున్న కలల సౌధాలను కూల్చవద్దని హితవు పలికారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యార్థి సౌశీల్య వికాసం, నైతిక విలువల సదస్సులో చాగంటి కోటేశ్వరరావు ముఖ్యఅతిథిదిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. అమరవీరుల చరిత్రలు చదవాలి: మాతృభాషను ఏమాత్రం తక్కువ చేసి చూడొద్దన్నారు. పిల్లలకు పద్యాలు, సాహిత్యంపై పట్టు సాధించేలా ప్రోత్సహిస్తే ఆ అందమే




వేరన్నారు. తరగతి గది అనేది విద్యార్థిని సంస్కారవంతునిగా తీర్చిదిద్దే పవిత్ర ప్రదేశమని, నేటి ఆధునిక కృత్రిమ మేధ సైతం చేయలేని అద్భుతాలను ఉపాధ్యాయులు మాత్రమే చేయగలరని ఉద్ఘాటించారు. పుట్టుకతో లేని అందాన్ని, గొప్పతనాన్ని విద్య మాత్రమే అందిస్తుందన్నారు. దేశ నిర్మాతలుగా నిలిచిన అబ్దుల్ కలాం, హోమీ భాభా, విక్రమ్ సారాభాయ్, మేడమ్ క్యూరీ లాంటి శాస్త్రవేత్తల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల తరహాలోనే దేశం కోసం శ్రమించిన వారి చరిత్రలు చదవాలన్నారు. కష్టమొస్తే కుంగిపోవద్దు: నాయకుల ప్రసంగాలు సమాజాన్ని రెచ్చగొట్టేలా కాకుండా, వృద్ధిలోకి తెచ్చేలా ఉండాలని సూచించారు. మన మాటలు పదిమంది మనసులు గెలుచుకునేలా ఉండాలన్నారు. కష్టపడటాన్ని ప్రతి ఒక్కరూ ఇష్టపడాలని, చెమట చిందించడమే మనిషికి నిజమైన పరిమళమని పేర్కొన్నారు. ఏమీ చేయకుండా 24 గంటల పాటు సెల్‌ఫోన్లు, యూట్యూబ్‌లలో పనికిరాని విషయాలు చూస్తూ సమయం వృథా చేయొద్దని సూచించారు. మనం చెత్తను చూడటం మానేసి, 'కృష్ణాతీరం' లాంటి అద్భుతమైన పుస్తకాలను చదవాలని సూచించారు. కష్టమొస్తే కుంగిపోకూడదని, నిరాశా నిస్పృహలతో ప్రాణాలు వదలడం పిరికితనం అన్నారు. ధైర్యంగా అన్నింటిని తట్టుకొని నిలబడినవారే జీవితంలో విజయాన్ని ని తెలిపారు. చ, అందరూ కష్టాలను దాటి నేడు విజయగాథలైన వారే అని చాగంటి తెలిపారు.

# నేతన్న సేవలో పథకం అర్హులకు మంత్రి సవిత కీలక సూచన..

**అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆ శాఖ అధికారులతో (సోమవారం) మధ్యాహ్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. 'నేతన్న సేవలో' పథకం అమలు, కార్యాచరణపై అధికారులతో చర్చించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు మంత్రి సవిత కీలక సూచనలు చేశారు. 'నేతన్న సేవలో' పథకానికి అర్హులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువులోపు చేనేత కార్మికులందరూ దరఖాస్తులు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని అందుకోవాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గుంటూరు జిల్లా చీరాలలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా ఏటా రూ.25 వేల ఆర్థికసాయాన్ని చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా 'నేతన్న సేవలో' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల గౌరవప్రదమైన జీవనమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఈ సందర్భంగా సవిత చెప్పుకొచ్చారు.